# నివేదిక

తేదీ 20-12-2025 న ఆంధ్ర మహిళ సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు మరియు హిందీ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థినులను ఎన్టీఆర్ గార్డెన్‌లో 19/12/2025 నుండి 29/12/2025 వరకు నిర్వహించిన తెలంగాణ కళాభారతి (ఎన్టీఆర్ స్టేడియం)లో ప్రజాకవి అందెశ్రీ ప్రాంగణంలోని 38వ పుస్తక ప్రదర్శన (Book Fair) కు తీసుకెళ్లడం జరిగింది. ఈ విద్యా పర్యటనకు తెలుగు, హిందీ విభాగాలకు చెందిన విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి తెలుగు విభాగాధిపతి మేడం ఎం. ఆలివేణి, తెలుగు అధ్యాపకురాలు ఏ. కీర్తన, మరియు హిందీ విభాగాధిపతి డా. పి.ఎం.డి. వసంత గారు నాయకత్వం వహించారు. వారి మార్గదర్శకత్వంలో విద్యార్థినులు వివిధ ప్రచురణ సంస్థల దాదాపుగా 3 00 స్టాళ్లను సందర్శించి, తెలుగు, హిందీతో పాటు ఇతర భాషల సాహిత్య గ్రంథాలను పరిశీలించడం జరిగింది.

పుస్తక ప్రదర్శన ద్వారా విద్యార్థినులకు సాహిత్యంపై ఆసక్తి పెరగడమే కాకుండా, నూతన రచనలు, ప్రసిద్ధ రచయితల పుస్తకాలు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే గ్రంథాలపై అవగాహన ఏర్పడింది. ఈ కార్యక్రమం విద్యార్థినుల జ్ఞానవృద్ధికి, పఠనాభిరుచిని పెంపొందించడానికి ఎంతో దోహదపడింది.ఈ విద్యా పర్యటన విజయవంతంగా నిర్వహించబడినందుకు అధ్యాపకులు, విద్యార్థినులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.




ప్రజాకవి
అందెశ్రీ ప్రాంగణం
38th HYDERABAD BOOK FAIR
December 19th to 29th 2025 – 01 PM to 9.00 PM
Telangana Kalabharathi (NTR STADIUM), Hyderabad.
SAY NO TO DRUGS


38th HYDERABAD BOOK
19th to 29th Dec. 2025 - 1:00pm to 9:00pm (All Days)
Telangana Kala Bharathi (NTR Stadium), Hyderabad.
38th HYDERABAD BOOK FAIR - 2025






సాక్షి

డిసెంబర్ । 2025

# పుస్తకం.. మా నేస్తం

## హైదరాబాద్ బుక్ ఫెయిర్‌కు విశేష స్పందన

కుటుంబ సమేతంగా తరలి వస్తున్న పుస్తక ప్రియులు

అన్ని వయస్సుల వారిని ఆకట్టుకుంటున్న పుస్తక ప్రదర్శన





**సాక్షి, సిటీబ్యూరో:** ఎప్పటిలాగే డిసెంబర్‌లో పుస్తక ప్రపంచం నగరానికి తరలివచ్చింది. చిన్నపిల్లల నుంచి వయోవృద్ధుల వరకు అన్ని వయస్సుల వారిని ఆకట్టుకునే పుస్తకాలు ఒక్కచోట చేరాయి. ఎన్‌టీఆర్ స్టేడియంలో జరుగుతున్న 38వ బుక్ ఫెయిర్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. కుటుంబ సమేతంగా పుస్తక ప్రదర్శనలో సందడి చేస్తున్నారు. ఎక్కువగా పిల్లల హడావుడి ఉంది. పిల్లల కథలు, పాటలు, బొమ్మలు, చిత్రలేఖనం, బేసిక్స్ పుస్తకాలకు డిమాండ్ కనిపిస్తోంది. హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో పురతన, అరుదైన పుస్తకాలు దర్శనమిస్తున్నాయి. తాళపత్ర గ్రంథాలను చూసి పిల్లలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. 1738 సంవత్సరం నాటి పుస్తకాలు బుక్ ఫెయిర్‌లో కనిపించాయి.

- బుక్ ఫెయిర్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిషర్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. రామాయణ, మహాభారతం వంటి ఆధ్యాత్మిక పుస్తకాల నుంచి పంచాంగం, జీవిత చరిత్రలు, పాడుప కథలు, విప్లవాలు, నవలలు, చందమామ, మజలి కథలు, స్ఫూర్తిదాయక కథలు, స్టోరీస్, పాటలు, సినీమా స్టోరీలు, పో పరీక్షలకు, అకడమిక్ బుక్స్, ఇంగ్లీష్, ందీ, తెలుగు, ఏఐ నేర్చుకోవడం తదితర పు ాలు వేలాదిగా స్టాల్స్‌లో అందుబాటులో ఉ యి. నాలుగైదేళ్ల వయసున్న విద్యార్థుల నుం 90 ఏళ్ల వృద్దుల వరకు పుస్తక ప్రదర్శనలో న మిచ్చారు. విద్యార్థులకు చిత్రలేఖనం పో నిర్వహించారు. విద్యార్థినుల నృత్యాలు ప్రత్ ఆకర్షణగా నిలిచాయి. ఆదివారం నృత్య ప్రద నలతో పాటు, సైన్స్ మ్యాజిక్ మిరాకిల్ షో ఉ టాయని నిర్వాహకులు తెలిపారు.

### పుస్తక లోకం.. అద్భుతం



జనరల్ నాలెడ్జ్, పర్సనల్ డెవలప్‌మెంట్, స్టోరీ బుక్స్, ఎడ్యుకేషన్ .. ఇలా అనేక పుస్తకాలు చాలా ఉన్నాయి. చరిత్ర పుస్తకాలు కనిపిస్తున్నాయి. పుస్తకాల లోకం చాలా బాగా అనిపించింది. బుక్ ఫెయిర్‌ను ఒక దఫా చూడండి అని స్నేహితులకు చెబుతుంటా.

– కీర్తన, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ కళాశాల

### పిల్లలకు పుస్తకాలపై శ్రద్ధ పెరిగింది



పుస్తకాలను చాలా ఇష్టంగా చదువుతాను. ఎప్పుడు బుక్ ఫెయిర్ వచ్చినా తప్పకుండా

### సాహిత్యంపై ఆసక్తి



సాహిత్యమంటే నాకు ఆసక్తి. కథలు, నవలలు, జీవిత చరిత్రలు చదువుతాను. కవిత్వం జోలికి

### య న రచయితలు వ



ఇప్పుడు కొత్త ట్రెండ్ మొదలైంది. యువత రచనలపై ఆసక్తి చూపిస్తున్నారు. 20 ఏళ్ల